
aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610




నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
తెలుగు దినపత్రిక
బుధవారం
12-08-2026 సంపుటి : 01 సంచిక : 141 పేజీలు : 08 వెల : ₹ 5/-

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com



# ఢిల్లీకి ఉగ్ర ముప్పు

- అలర్ట్ చేసిన ఇంటెలిజెన్స్
- అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం
- బంగ్లా, పాక్ బోర్డర్లలో మరింత నిఘా
- ఢిల్లీ, జమ్మూకాశ్మీర్‌లో భద్రత కట్టుదిట్టం
- సరిహద్దుల గుండా చొరబాట్లకు అవకాశం
- టైర్-2 నగరాలపై కూడా ఉగ్రవాదుల దృష్టి
- తప్పుడు హెచ్చరికలతో దృష్టి మళ్లించే వ్యూహం
- పాక్ సరిహద్దులో 'ఆపరేషన్ అలర్ట్' అమలు

**స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఉగ్ర ముప్పుపై హెచ్చరికలు**

03

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు పాల్పడే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో ఉగ్రవాదులు దేశంలోని కీలక ప్రాంతాలను టార్గెట్ చేసే ప్రమాదం ఉందన్న సమాచారంతో పాక్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేస్తూ ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టింది




# 3.43 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు

- 15న సంగారెడ్డిలో లక్ష మందితో భారీ బహిరంగ సభ
- జనసమీకరణ, భద్రత, వేదిక ఏర్పాట్లపై ఫోకస్
- ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏర్పాట్లపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్ ఆగస్టు 11. (మహాప్రభ)**
పంద్రాగస్టు రోజు సంగారెడ్డి పట్టణంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనసమీకరణ, భద్రత, వేదిక తదితరాంశాలపై ఫోకస్ పెట్టింది. ఇదే అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లతోనూ మంత్రి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం

-మిగతా 3 లో

## పాతబస్తీ మెట్రో పనుల్లో
# వేగం పెంచాలి

**వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలి**



- ఎంజీబీఎస్--చాంద్రాయణగుట్ట కారిడార్‌పై ప్రత్యేక దృష్టి
- రోడ్డు విస్తరణ, భూసేకరణ పనులు పూర్తి చేయాలి
- పెరుగుతున్న రద్దీకి కొత్త కోచ్‌ల కొనుగోలు
- ప్రయాణికుల కోసం అదనపు బోగీల ఏర్పాటు
- ఫేజ్-2 పనులకు ఢిల్లీ మెట్రో సలహాలు
- మెట్రో విస్తరణపై ఉన్నతస్థాయి సమీక్ష
- డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
- పెట్టుబడుల ఆకర్షణకు అంతర్జాతీయ ప్రమాణాల ఏర్పాట్లు
- గత సమ్మిట్ ఫలితాలపై నివేదిక కోరిన సీఎం
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**హైదరాబాద్ ఆగస్టు 11. (మహాప్రభ)**
హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్)కు సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు మంగళవారం సీఎం ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పొడవునా రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కారిడార్ లో మెట్రో పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని సూచించారు. మెట్రో విస్తరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్ మెట్రోకు రోజురోజుకు రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో దానికి అనుగుణంగా

-మిగతా 3 లో



03


## టీఎంసీకి సుప్రీంకోర్టులో
# ఎదురుదెబ్బ

- బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్‌పై ఊరట నిరాక
- ఈడీ చర్యలకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
- కలకత్తా హైకోర్టు తీర్పుకు మద్దతు
- రూ.440 కోట్ల నిధులపై కొనసాగుతున్న ఆంక్షలు
- మనీ లాండరింగ్ కేసులో వేగంగా విచారణ
- రోజువారీ ఖర్చులకు మాత్రమే పరిమిత అనుమతి
- నిధుల మళ్లింపుపై ఈడీ కీలక ఆరోపణలు
- విమానం, హెలికాప్టర్ కొనుగోళ్లపై అనుమానాలు
- ఆరు ఖాతాలు ఫ్రీజ్.. మూడింటికి టీఎంసీ సంబంధం

# అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే

- చైనా వ్యాఖ్యలకు భారత్ గట్టి సమాధానం
- 'వాస్తవాన్ని ఎవరూ మార్చలేరు' అంటూ స్పష్టీకరణ
- సరిహద్దు శాంతి ద్వైపాక్షిక సంబంధాలకు కీలకం
- ఎల్ఏసీ వెంట పరిస్థితులపై భారత్-చైనా సమీక్ష
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి దౌత్య, సైనిక మార్గాలు
- డబ్ల్యూఎంసీసీ, కమాండర్ స్థాయి చర్చలు కొనసాగింపు

03





# ప్రయివేటు నర్సులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలి

- నర్సుల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన స్పందన
- హాస్పిటల్ యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చించాలని డిమాండ్
- హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోవడం బాధాకరం
- సిబ్బంది సంక్షేమంపై యాజమాన్యాల నిర్లక్ష్యమా?
- పని వేళలు, జీతాల అంశాల్లో నర్సుల ఆందోళనలు
- స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్
- ప్రైవేట్ ఆస్పత్రులకు స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం
- నర్సుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి
- ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందికి అండగా ఉంటామన్న కవిత

**హైదరాబాద్ ఆగస్టు 11. (మహాప్రభ)**
ప్రయివేటు ఆస్పత్రుల్లో పని చేసే నర్సులకు హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోవటం బాధకరమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో తనను కలిసిన ప్రయివేటు హాస్పిటల్స్ నర్సులతో ఆమె మాట్లాడారు.

-మిగతా 3 లో



## పాలిమర్ కరెన్సీ నోట్లకు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్

- రూ.10, రూ.20 నోట్లపై ప్రయోగాత్మక అమలు
- ఒక్కో డినామినేషన్‌లో 100 కోట్ల నోట్లు జారీ
- ఆర్‌బీఐ సిఫార్సుతో ముందడుగు వేసిన కేంద్రం
- విజయవంతమైతే దేశవ్యాప్తంగా విస్తరణకు అవకాశం
- కాగితపు నోట్లకు ప్రత్యామ్నాయం కాదన్న ప్రభుత్వం
- ప్రాథమిక దశలోనే పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ
- అమలు తేదీ, వ్యయంపై ఇంకా స్పష్టత లేదు
- ఎక్కువ కాలం మన్నే నోట్లపై ప్రభుత్వ దృష్టి
- అంతర్జాతీయ అనుభవాల ఆధారంగా కొత్త ప్రయోగం

03

## సర్ పేర అర్హుల ఓట్ల తొలగింపుపై
# పోరాటం

**దాదాపు 74 లక్షల ఓట్లు తొలగించే అవకాశం**

- అర్హులైన ఓటర్ల హక్కులు కాపాడేందుకు చర్యలు
- కొండల్‌రెడ్డికి భూకేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలి
- టెస్సరాక్ట్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయింపా?
- వాస్తవాలు తేలేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ ఆగస్టు 11. (మహాప్రభ)**
సర్ ప్రక్రియలో అర్హులైన కొంతమంది ఓటర్ల పేర్లు తొలగించబడుతున్నట్టు కనిపిస్తోందనీ, అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా న్యాయపరంగా, పార్టీ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. అర్హులైన ఓట్లు తొలగించకుండా పోరాటం చేస్తామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సర్ కమిటీతో కేటీఆర్ సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేశారు. సర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో మొత్తం 3.39 కోట్ల ఓట్లు ఉన్నాయని చెప్పారు. అందులో దాదాపు 74 లక్షల ఓట్లు 'అన్‌కలెక్టబుల్'గా ఉన్నాయనీ, వాటి నుంచి ఇప్పటివరకు స్పందన


-మిగతా 3 లో



# నేడు అరుదైన సంపూర్ణ సూర్యగ్రహణం

- 55 దేశాల్లో కనిపించనున్న ఖగోళ అద్భుతం
- భారత్‌లో మాత్రం కనిపించని సూర్యగ్రహణం
- 1999 తర్వాత ఐరోపాలో అరుదైన దృశ్యం
- సూర్యుడు--చంద్రుడు--భూమి ఒకే సరళరేఖలో
- చంద్రుడు పూర్తిగా కప్పేస్తేనే సంపూర్ణ గ్రహణం
- ఖగోళ ప్రేమికుల్లో ఉత్సాహం
- ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక వీక్షణ ఏర్పాట్లు
- ఆకాశంలో అద్భుత దృశ్యానికి కౌంట్‌డౌన్

03



## అర్హులైన వారికి చేయూత పెన్షన్లు దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా జరగాలి.

-స్వీకరించిన దరఖాస్తుల డేటా ఎంట్రీ
-అధికారుల సమన్వయంతో పటిష్ట పర్యవేక్షణతో ముందుకు పోవాలి.
--చేయూత పెన్షన్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు.
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ జిల్లా -11ఆగస్ట్ (మహాప్రభ ).**
ప్రభుత్వం నూతనంగా అందించే 7 రకాల చేయూత పెన్షన్ల కు అర్హులైన వారి దరఖాస్తుల స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని మినీ సమావేశ మందిరం నుంచి జిల్లా అధికారులు, ఏం పి డి ఓ లు, మండల స్పెషల్ అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ నెల 15 నుంచి నూతనంగా ఇచ్చే చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారిని గుర్తించాలని, ప్రజా ప్రతినిధుల నుంచి, ప్రజావాణి కార్యక్రమంలో పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను తక్షణమే ఎంట్రీ చేయాలన్నారు.చేయూత పెన్షన్ల దరఖాస్తుల కోసం హెల్ప్ డెస్క్ నెంబర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఏం పి డి ఓ కార్యాలయం, మున్సిపల్ ఆఫీస్ వద్ద చేయూత పెన్షన్ల కోసం ప్రజలకు అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధాప్య పింఛన్లు మరియు బీడీ కార్మికుల పెన్షన్లుమినహాయించి మిగతా పెన్షన్ల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు.వృద్ధాప్య , బీడీ కార్మికుల పింఛన్లపై ప్రభుత్వం అనుమతించిన తర్వాత వాటిని పరిష్కరించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో చేయూత పెన్షన్ల దరఖాస్తులను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు తాహసిల్దార్లు,ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఏపీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డపై అక్కసు ....

రాజకీయంగా ఎదుర్కోలేక దొడ్డి దారిన బ్యానర్లు చించివేత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి- కౌన్సిలర్ జైపాల్ నాయక్



**తూప్రాన్ ఆగస్టు 11(మహా ప్రభ)**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ మహంకాళీ జాతర సందర్భంగా తూప్రాన్ లోని జెండా వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానరు పై ఉన్న తన ఫోటో ను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారని 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్ తెలిపారు. బ్యానరు పై కేవలం తన ఫోటో మాత్రమే చించివేయడం ఒక గిరిజన బిడ్డడనైన తాను రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక, డైరెక్టుగా తనను ఎదుర్కొలేక తమకున్న అక్కసును బ్యానరు పై చూపించి పైశాచిక ఆనందం పొందారని జైపాల్ తెలిపారు. దమ్ముంటే తనను ఎదుర్కోవాలి కానీ ఇలా బ్యానరును చించి చిల్లర రాజకీయాలు చేయొద్దని కుట్రదారులకు సూచించారు పోలీసులకు ఫిర్యాదు చేశానని దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారని కౌన్సిలర్ జైపాల్ నాయక్ తెలిపారు

## యూనిఫామ్ స్టిచింగ్ సెంటర్లను పరిశీలించిన డిఆర్డిఓ

డిఆర్డిఓ దామోదర్ రెడ్డి సూచనలు: నాణ్యతతో యూనిఫామ్‌లు కుట్టండి
స్కూల్ యూనిఫామ్‌ల నాణ్యతపై డిఆర్డిఓ తనిఖీ



**గాంధారి: ఆగస్టు 11(మహా ప్రభ)**
గాంధారి మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న యూనిఫామ్ స్టిచింగ్ సెంటర్లను డిఆర్డిఓ దామోదర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్టిచింగ్ చేస్తున్న కార్మికులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్‌లలో షర్టులకు జేబులు, కాలర్లు నీటుగా, నాణ్యతతో కుట్టాలని ఆయన తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్‌లు సకాలంలో, నాణ్యత ప్రమాణాలతో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశ్వర్, ఎపిఎం ప్రసన్న కుమార్, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## జరిమానా సరే.. పరిష్కారమేది?

**గురుగ్రామ్ఆగస్టు 11( మహాప్రభ**
హర్యానాలోని గురుగ్రామ్‌లో భారీ వర్షాల కారణంగా రోడ్లు జలమయమై నదులను తలపిస్తుండటంతో 'కార్స్ 24' సంస్థ వినూత్నంగా ఒక బ్రాండెడ్ నీలిరంగు పడవను రోడ్లపైకి తెచ్చింది. నగరంలో వరద పరిస్థితిని ఎద్దేవా చేస్తూ, సదరు సంస్థ చేసిన ఈ పనికి రూ 50,000 జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఈ ఘటనపై కార్స్ 24 సంస్థ బ్రాండ్ అండ్ కమ్యూనికేషన్ హెడ్ ప్రాచీ శర్మ స్పందిస్తూ 'మేము చేసిన ఈ పనికి జరిమానా కట్టాం. అయితే అసలు నగరాన్ని ఇలా నీటిపాలు చేసిన అధికారులకు జరిమానా ఎవరు వేస్తారు?' అని ప్రశ్నించారు. ఈ పడవను తాము కేవలం అధికారుల వైఫల్యాన్ని, రోడ్ల దుస్థితిని ఎత్తిచూపేందుకే ప్రయోగించామని ఆమె తెలిపారు. ఒక జోక్ రోజువారీ అవసరంగా మారినప్పుడు అది జోక్ కాదని ఆమె అన్నారు. రోడ్లపై పడవలు నడపాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని, తాము ఈ జరిమానాను భరించేందుకు సిద్ధమేనని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు మేలు జరుగుతుందంటే తాము మరోసారి పడవను దించాల్సి వచ్చినా వెనుకాడబోమని తెలిపారు. కాగా ఈ ఘటనపై పూర్తి వివరాలు అందాకనే స్పందించగలనని గురుగ్రామ్ ట్రాఫిక్ ఏసీపీ సత్యపాల్ యాదవ్ తెలిపారు. ఈ ఉదంతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

## సలాక కృష్ణమూర్తి శర్మ గారి జ్యోతిష్య జ్ఞానానికి జ్యోతిష్య రత్న బిరుదుతో గౌరవం

-మెదక్ ముత్తాయికోటలో తెలంగాణ బ్రాహ్మణ సేవ సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా గోరింటాకు సంబరం

**మెదక్, ముత్తాయికోట, ఆగస్టు 11. (మహాప్రభ)**
ఆధ్యాత్మికతకు, సనాతన ధర్మ పరిరక్షణకు, వేద సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని ముత్తాయికోటలో నిర్వహించిన గోరింటాకు సంబరం భక్తి, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవంతో కన్నుల పండువగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవ సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామేశ్వర్ శర్మ, మెదక్ జిల్లా అధ్యక్షులు శాలాక రాజేశ్వర్ శర్మ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్య క్రమానికి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, బ్రాహ్మణ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ప్రముఖ సీనియర్ బ్రాహ్మణోత్తములు, అపర చాణక్యుడిగా పేరుగాంచిన, ఎందరో జీవితాలకు జ్యోతిష్య జ్ఞానంతో మార్గదర్శకత్వం అందించిన జ్యోతిష్య నిపుణులు బ్రహ్మశ్రీ శాలాక కృష్ణమూర్తి శర్మ గారి విశిష్ట సేవలను గుర్తిస్తూ "జ్యోతిష్య రత్న" అనే ప్రతిష్ఠాత్మక బిరుదును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.




వేదాలు, శాస్త్రాలు, జ్యోతిష్య విజ్ఞానం పట్ల అపారమైన పాండిత్యాన్ని కలిగి, గ్రహ గతులను విశ్లేషిస్తూ అనేకమంది జీవితాల్లో వెలుగులు నింపిన శాలాక కృష్ణమూర్తి శర్మ సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. జ్యోతిష్య శాస్త్రాన్ని కేవలం భవిష్యత్తును చెప్పే ప్రక్రియగా కాకుండా, మనిషి జీవితానికి దిశానిర్దేశం చేసే జ్ఞానవిజ్ఞానంగా భావిస్తూ ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. 'గ్రహాల గమనాన్ని గమనించి... జీవిత గమనానికి మార్గం చూపే జ్యోతిష్య పాండిత్యం" అనే రీతిలో శాలాక కృష్ణమూర్తి శర్మ గారి సేవలను పలువురు ప్రశంసించారు. ఆయన జ్ఞానం, అనుభవం, ఆధ్యాత్మిక చింతన, జ్యోతిష్య పరిజ్ఞానం ఎంతోమందికి ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని అందించాయని అన్నారు. గోరింటాకు సంబరంలో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని గోరింటాకు పెట్టుకుంటూ, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సనాతన ధర్మ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బ్రాహ్మణ సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు మరింత బలం చేకూరిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, తూప్రాన్, నర్సాపూర్, మెదక్ ప్రాంతాల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతూ, సనాతన సంప్రదాయాల సౌరభాన్ని చాటుతూ సాగిన ఈ గోరింటాకు సంబరం మెదక్ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గ్రామాల్లోని సర్కారీ స్కూళ్లపై ఎందుకీ నిర్లక్ష్యం?


-15 నుంచి దేశవ్యాప్తంగా సీజేపీ ప్రచారం



**న్యూఢిల్లీ ఆగస్టు 11( మహాప్రభ )**
గ్రామీణ భారతంలో విద్యాపరమైన మౌలిక సదుపాయాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచేందుకు దేశవ్యాప్తంగా ఒక ప్రచారాన్ని ప్రారంభించనున్నట్టు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మంగళవారం ప్రకటించారు. ఆగస్టు 15న ఈ కార్యక్రమాన్ని దీప్కే ప్రారంభించనున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహారాష్ట్ర హింగోలిలోని తన స్వగ్రామం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు చెప్పారు. స్వాతంత్ర్యానంతరం గడచిన 80 సంవత్సరాల్లో దేశంలో అత్యంత అధికంగా నిర్లక్ష్యానికి గురైనది గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ బడులేనని ఆయన చెప్పారు.

## ఏటా వెయ్యి కోట్ల గుడ్లు వృథా..

-భారత్‌పై ఎన్ఈసీసీ నివేదిక వెల్లడి
-ఒకరు ఏడాదికి సగటున తినేవి 101



**న్యూఢిల్లీ ఆగస్టు 11( మహాప్రభ )**
భారతదేశంలో గుడ్ల వినియోగం, ఉత్పత్తిపై వెలువడిన నివేదిక పలు ఆసక్తికర వివరాలను వెల్లడించింది. నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ(ఎన్ఈసీసీ) ప్రజల్లో గుడ్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నది. 25 వేల మందికిపైగా పౌల్ట్రీ రైతులు సభ్యులుగా ఉన్న ఎన్ఈసీసీ రోజువారీ గుడ్డు ధరలను నిర్ణయించడంలో కీలక ప్రాత్ర పోషిస్తున్నది. ప్రస్తుతం భారత పౌల్ట్రీ రంగం సుమారు రూ.1,14,000 కోట్ల విలువతో ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటిగా ఎదిగింది.ఏటా 13,800 కోట్ల గుడ్లను ఉత్పత్తి చేస్తూ, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద గుడ్ల ఉత్పత్తిదారుగా నిలిచింది. అయితే ఇందులో 11,000 కోట్ల గుడ్లు మాత్రమే వినియోగదారులకు అందుతున్నాయి. రవాణా లోపాల కారణంగా ఏటా 1,000 కోట్ల గుడ్లు వృథా అవుతున్నాయని 'ఇంక్-42' తన అధ్యయనంలో తెలిపింది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు గుడ్ల ఉత్పత్తిలో ముందున్నాయి. ఒక భారతీయుడు ఏడాదికి సగటున 101 గుడ్లను మాత్రమే తింటున్నాడు. ఇది ప్రపంచ సగటు కంటే 44 శాతం తక్కువ.

## మిస్సింగ్ కేసులపై ఉత్తర్వులు.. రాష్ట్రాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

-పిల్లలు..పెద్దలు సహా అందరికీ వర్తిస్తాయి




**న్యూఢిల్లీ ఆగస్టు 11( మహాప్రభ )**
మిస్సింగ్ కేసుల్లో ఎఫ్ఐఆర్ వెంటనే నమోదుచేయాలంటూ ఇంతకుముందు జారీచేసిన ఉత్తర్వులు..వయసు, లింగభేదం లేకుండా ప్రతి ఒక్కరికీ వర్తిస్తాయని సుప్రీంకోర్టు తాజాగా స్పష్టతనిచ్చింది. ఉత్తర్వుల్లో 'వ్యక్తి' అనే పదం కేవలం పిల్లలను మాత్రమే సూచిస్తున్నదని, పెద్దలకు వర్తించదని కొన్ని రాష్ట్రాలు భావించటాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది.ఇంతక్రితం తాము జారీచేసిన ఉత్తర్వులో భాష స్పష్టంగా, సందేహానికి తావు లేకుండా ఉన్నదని సుప్రీంకోర్టు ధర్మాసనం తాజాగా పేర్కొన్నది. ఏదైనా రాష్ట్రం ఉత్తర్వును పాటించటంలో విఫలమైతే సంబంధిత ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ధిక్కార నోటీసు జారీ చేస్తామని హెచ్చరించింది.

## జాంబీ డ్రగ్స్‌కు బానిసవుతున్న పంజాబ్..

-ఎంపీ హర్భజన్ వీడియోపై వివాదం



**న్యూఢిల్లీ ఆగస్టు 11( మహాప్రభ )**
బీజేపీ రాజ్యసభ ఎంపీ, మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్.. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేసిన ఓ వీడియో ఇప్పుడు తీవ్ర వివాదాన్ని సృష్టిస్తున్నది. పంజాబీ యువత డ్రగ్స్ బానిసై.. జాంబీలుగా మారిపోతున్నట్లు తన వీడియోలో ఎంపీ హర్భజన్ ఆరోపించారు. ఇటీవల బీజేపీలో చేరిన హర్భజన్.. పంజాబ్ సర్కారు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తలపాగా కట్టుకున్న ఇద్దరు వ్యక్తులు జాంబీల తరహాలో నిలబడి ఉన్న వీడియోను టర్బనేటర్ తన ఎక్స్‌లో షేర్ చేశారు. పంజాబ్‌ను ఎలా మార్చారో చూడండి అంటూ ఆయన కామెంట్ చేశారు. తన పంజాబ్‌పై చెడు దృష్టి పడిందని ఆరోపించారు. పంజాబ్‌ను, పంజాబీ యువతను ప్రభుత్వాలు నిర్వీర్యం చేసినట్లు హర్భజన్ ఆరోపించారు. ఈ వీడియోకు మిలియన్ల సంఖ్యలో వ్యూవ్స్ వచ్చాయి. జాంగీ డ్రగ్‌గా పిలువబడే గ్జైలజైన్ డ్రగ్ తీసుకోవడం వల్ల ఆ వ్యక్తులు అలా మారినట్లు తెలుస్తోంది.ఎంపీ హర్భజన్ పోస్టు చేసిన వీడియోపై విమర్శలు వస్తున్నాయి. ఆ వీడియోను పంజాబ్‌లో షూట్ చేయలేదని ఆప్ నేత , పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా ఆరోపించారు. బీజేపీ పంజాబ్ సర్కారును అపఖ్యాతికి గురి చేస్తున్నదని పేర్కొన్నారు. రాజస్థాన్‌లో తీసిన వీడియోకు పంజాబ్ అని చెప్పి తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆయన తెలిపారు. గుజరాతీ పోర్టుల్లో భారీ స్థాయిలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంటున్నారని, అక్కడ నుంచి ఆ డ్రగ్స్ పంజాబ్‌కు వస్తున్నట్లు చీమా ఆరోపించారు. తాజా భజ్జీ పోస్టు చేసిన వీడియోను రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్ జిల్లాలో షూట్ చేసినట్లు తెలుస్తోంది.

## సిరియా మాజీ అధ్యక్షుడు బాషర్ అల్ అసద్‌కు మరణశిక్ష ఖరారు

**న్యూఢిలీ ఆగస్టు 11( మహాప్రభ**
సిరియా మాజీ అధ్యక్షుడు బాషర్ అల్ అసద్ కు .. స్థానిక కోర్టు మరణశిక్షను ఖరారు చేసింది. యుద్ధ నేరాలకు పాల్పడిన కేసులో ఆ శిక్షను విధించారు. సుమారు 14 ఏళ్ల పాటు సిరియాలో అంతర్యుద్ధాన్ని కొనసాగించారని, దాన్ని మర్డర్‌గా తేల్చుతూ శిక్షను ఖరారు చేశారు. అసద్ సోదరుడు మాహెర్ అల్ అసద్‌కు కూడా యుద్ధ నేరాల కింద మరణశిక్షను ఖరారు చేశారు. అయితే ఇద్దరూ కూడా ఈ కేసులో కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కాలేదు. బాషర్ తరపున ఆయన తల్లి బంధువు ఆతెఫ్ నాజిబ్ హాజరయ్యారు.సిరియా న్యాయ వ్యవస్థ తొలిసారి



బాషర్ అల్ అసద్‌కు మరణశిక్షను ఖరారు చేసింది.2024 డిసెంబర్‌లో అసద్‌తో పాటు ఆయన ఫ్యామిలీ రష్యాకు పరారీ అయిన విషయం తెలిసిందే.

హయ్యత్ తాహిర్ అల్ షామ్ నేతృత్వంలోని విపక్ష దళాలు డమస్కస్‌కు దూసుకురావడంతో బాషర్ దేశం విడిచి పారిపోయారు. దీంతో సిరియాలో సుమారు 50 ఏళ్ల అసద్ ఫ్యామిలీ పాలన అంతమైంది. మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడడం, సామూహిక హత్యలకు పాల్పడిందెవరో అన్న కోణంలో విచారణ చేపట్టారు. సిరియా మాజీ అధ్యక్షుడు అసద్‌కు రష్యా ఆశ్రయం కల్పించిన విషయం తెలిసిందే. సిరియాలో జరిగిన మారణహోమంలో సుమారు 5 లక్షల మంది మరణించారు. లక్షల సంఖ్యలో జనం నిరాశ్రయులయ్యారు.

# ఢిల్లీకి ఉగ్ర ముప్పు

-స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఉగ్ర ముప్పుపై హెచ్చరికలు
- అలర్ట్ చేసిన ఇంటెలిజెన్స్
- అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం
- బంగ్లా, పాక్ బోర్డర్లలో మరింత నిఘా
-ఢిల్లీ, జమ్మూకాశ్మీర్‌లో భద్రత కట్టుదిట్టం
-సరిహద్దుల గుండా చొరబాట్లకు అవకాశం
-టైర్-2 నగరాలపై కూడా ఉగ్రవాదుల దృష్టి
-తప్పుడు హెచ్చరికలతో దృష్టి మళ్లించే వ్యూహం
-పాక్ సరిహద్దులో 'ఆపరేషన్ అలర్ట్' అమలు



న్యూఢిల్లీ,
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ దేశంలో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐ మద్దతుతో ఉగ్రవాదులు సరిహద్దుల వద్ద లేదా దేశంలోని ఇతర ప్రాంతాల్లో దాడులకు పాల్పడవచ్చన్న సమాచారంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేస్తూ కీలక చర్యలు చేపట్టింది. ఆగస్టు 15న ఢిల్లీ, జమ్మూకాశ్మీర్ వంటి ప్రాంతాల్లో భద్రతా బలగాల దృష్టి వేడుకలపై కేంద్రీకృతమై ఉంటుందని, ఇదే అదునుగా దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ భావిస్తున్నదని 'ఇంటెలిజెన్స్ బ్యూరో' (ఐబీ) అధికారి ఒకరు తెలిపారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే), బలూచిస్తాన్‌లో నెలకొన్న అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఐఎస్ఐ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు నిఘావర్గాలు అంచనా వేస్తున్నాయి. జమ్మూకాశ్మీర్‌లోకి ఉగ్రవాదులను చొరబడేలా చేయడం, బంగ్లాదేశ్ సరిహద్దుల ద్వారా పంపడం వంటి ప్రయత్నాలు జరగవచ్చని హెచ్చరికలు జారీ అయ్యాయి. అంతేకాకుండా, భద్రత తక్కువగా ఉండే టైర్ 2 నగరాలను లక్ష్యంగా చేసుకునే ప్రమాదం కూడా ఉంది. కొన్నిసార్లు భద్రతా ఏజెన్సీల దృష్టిని పక్కదారి పట్టించేందుకు ఢిల్లీ లేదా కాశ్మీర్‌లో దాడులంటూ తప్పుడు సమాచారం సృష్టించి, మరోచోట దాడికి దిగే వ్యూహం కూడా ఐఎస్ఐ అనుసరించవచ్చని ఓ అధికారి వివరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో పాకిస్తాన్‌తో ఉన్న పశ్చిమ సరిహద్దులో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) 'ఆపరేషన్ అలర్ట్' ను ప్రారంభించింది. ఆగస్టు 10 నుంచి 17 వరకు కొనసాగే ఈ ఆపరేషన్‌ను బీఎస్ఎఫ్ సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తూ, నిఘా, పెట్రోలింగ్‌ను గణనీయంగా పెంచారు. మరోవైపు బంగ్లాదేశ్ సరిహద్దులో భద్రతను పటిష్టం చేసేందుకు పశ్చిమబెంగాల్‌లోని సరిహద్దు జిల్లాల్లో సుమారు 40 'సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో' (ఎస్ఐబీ)' యూనిట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది.

# 3.43 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు



మొదటి తరువాయి

ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంగారెడ్డి బహిరంగ సభను జయప్రదం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. అదే రోజు ఏకకాలంలో అన్ని జిల్లాల్లో కార్డులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుంచి మొత్తం పది మంది లబ్దిదారులకు సీఎం స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని తెలిపారు. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ఆదేశించారు. స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల రాష్ట్రంలోని 3.42 కోట్ల మంది అర్హులైన లబ్దిదారులు ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ప్రతి అర్హుడికి ప్రతి నెలా ఆరు కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని తెలిపారు. సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఇందుకోసం సరఫరా చేస్తోందని చెప్పారు. స్మార్ట్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి ఆహార భద్రతను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# సర్ పేర అర్హుల ఓట్ల తొలగింపుపై పోరాటం

మొదటి తరువాయి

రాలేదని ఎన్నికల కమిషన్ చెప్తోందన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఓట్లు అన్‌కలెక్టబుల్‌గా ఉండటం, వాటిలో చాలా ఓట్లు తొలగించబడే అవకాశం ఉందనే పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. సుమారు 60 లక్షల ఓట్లలో అనామలీస్ ఉన్నట్టు సమాచారం ఉందన్నారు. సర్ ప్రక్రియ పూర్తయ్యే నాటికి కేవలం రెండు కోట్ల ఓట్లు మాత్రమే ఎలాంటి సమస్యలు లేకుండా మిగిలే పరిస్థితి కనిపిస్తోందనీ, మిగిలిన ఓట్లలో కొన్ని తొలగిపోయే అవకాశం ఉందనీ, మరికొన్నింటిలో తప్పులు, అనుమానాలు ఉన్నట్టు ఎన్నికల కమిషన్ నుంచి సమాచారం వస్తోందని చెప్పారు. అర్హులైన వారి ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకుండా చూడటం అత్యంత ముఖ్యమని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని ఎన్నికల అధికారులు చెప్తున్నారని తెలిపారు. ఆ జాబితా ప్రచురణ అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాల వారీగా పార్టీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. ఇప్పటికే పార్టీ లీగల్ సెల్‌తో సమావేశమై, న్యాయ నిపుణుల సలహాలు కూడా తీసుకున్నామని వివరించారు. రేపు, ఎల్లుండి కొన్ని సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నామని అన్నారు. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌తో చర్చించిన అనంతరం ఆ సమావేశాల పూర్తి వివరాలు, కార్యాచరణను వెల్లడిస్తామన్నారు. జిల్లాల వారీగా జరిగే సమావేశాల్లో స్థానిక పరిస్థితులను సమీక్షించి, అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.


# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

మొదటి తరువాయి

అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణికుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్ కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మెట్రో రైల్ కోచ్ లను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి అవసరమైన సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. డిసెంబర్ లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ డిసెంబర్ లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యాపార రంగంలో వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్ లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది నిర్వహించిన సమ్మిట్ లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పురోగతికి సంబంధించి పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, ప్రభుత్వ సలహాదారులు రామకృష్ణారావు, ఎన్వీఎస్ రెడ్డి, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే

-చైనా వ్యాఖ్యలకు భారత్ గట్టి సమాధానం
-'వాస్తవాన్ని ఎవరూ మార్చలేరు' అంటూ స్పష్టీకరణ
-సరిహద్దు శాంతి ద్వైపాక్షిక సంబంధాలకు కీలకం
-ఎల్ఏసీ వెంట పరిస్థితులపై భారత్-చైనా సమీక్ష
-పెండింగ్ సమస్యల పరిష్కారానికి దౌత్య, సైనిక మార్గాలు
-డబ్ల్యూఎంసీసీ, కమాండర్ స్థాయి చర్చలు కొనసాగింపు



న్యూఢిలీ
అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్ లో అంతర్భాగమేనని విదేశాంగ శాఖ మరోసారి స్పష్టంచేసింది. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందని పేర్కొన్నది. ఈ వాస్తవాన్ని మార్చడం ఎవరితరం కాదని తేల్చిచెప్పింది. అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు భారత పేర్లను అధికారికంగా గుర్తించడంపై చైనా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ ఈ విధంగా స్పందించింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో విడదీయలేని అంతర్భాగమని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. భారత నిర్ణయాన్ని 'చెల్లదు' అంటూ చైనా చేసిన ప్రకటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరని స్పష్టంచేశారు. భారత్-చైనా సంబంధాల్లో సరిహద్దు అంశాలు అత్యంత కీలకమైనవని జైస్వాల్ తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత కొనసాగడం రెండు దేశాల విస్తృత సంబంధాలకు ఎంతో ముఖ్యమన్నారు. సరిహద్దు పరిస్థితులు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతాయని స్పష్టంచేశారు. ఆగస్టు 6న జరిగిన భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల సంప్రదింపులు, సమన్వయ యంత్రాంగం 36వ సమావేశంలో వాస్తవాధీన రేఖ వెంట పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత కొనసాగించాల్సిన అవసరాన్ని భారత్ మరోసారి నొక్కి చెప్పిందన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ఉన్న దౌత్య, సైనిక మార్గాలను కొనసాగించాలని రెండు దేశాలు అంగీకరించినట్లు జైస్వాల్ తెలిపారు. డబ్ల్యూఎంసీసీ సమావేశాలు, స్థానిక కమాండర్ స్థాయి చర్చలు సహా ఇతర అంగీకార మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

# నేడు అరుదైన సంపూర్ణ సూర్యగ్రహణం

55 దేశాల్లో కనిపించనున్న ఖగోళ అద్భుతం
భారత్‌లో మాత్రం కనిపించని సూర్యగ్రహణం
1999 తర్వాత ఐరోపాలో అరుదైన దృశ్యం
సూర్యుడు--చంద్రుడు--భూమి ఒకే సరళరేఖలో
చంద్రుడు పూర్తిగా కప్పేస్తేనే సంపూర్ణ గ్రహణం
ఖగోళ ప్రేమికుల్లో ఉత్సాహం
ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక వీక్షణ ఏర్పాట్లు
శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షిస్తున్న ఖగోళ ఘటన
ఆకాశంలో అద్భుత దృశ్యానికి కౌంట్‌డౌన్



న్యూఢిల్లీ
ఈ నెల 12న అరుదైన సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. దీనిని సంపూర్ణంగా లేదా పాక్షికంగా దర్శించేందుకు పలు దేశాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇది భారత్‌లో కన్పించక పోయినా 55 దేశాల్లో కనిపిస్తుంది. సూర్యుడు, చంద్రుడు, భూమి ఒక సరళరేఖ పైకి వచ్చినప్పుడు చంద్రుడు.. సూర్యునికి, భూమికి మధ్యగా నేరుగా వెళ్లడం వల్ల మన గ్రహంపై నీడ పడుతుంది. సూర్యుడి కాంతిని కొంత లేదా పూర్తిగా చంద్రుడు అడ్డుకోవడాన్ని సూర్యగ్రహణం అంటారు. చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కప్పేస్తే సంపూర్ణ సూర్యగ్రహణం. 1999 తర్వాత ఐరోపా ప్రధాన భూ భాగంలో సంపూర్ణ సూర్యగ్రహణం కనిపించనుంది.

# ప్రయివేటు నర్సులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలి

మొదటి తరువాయి

వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రయివేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు పెద్ద ఎత్తున ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. అయినా ఆయా హాస్పిటల్స్ లో పనిచేసే సిబ్బందికి మాత్రం ఇబ్బందులు తప్పడం లేదని విమర్శించారు. కనీసం హెల్త్ ఇన్సూరెన్స్ వాళ్లకు లేకపోవడం సరికాదన్నారు. వెంటనే ఈ విషయంపై ప్రభుత్వం ప్రయివేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో చర్చించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి ఇన్సూరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా పని వేళలు, జీతాలు, ఓవర్ టైమ్ వంటి అంశాల్లో తెలంగాణాకు చెందిన ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోని ప్రయివేటు హాస్పిటల్స్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రయివేటు ఆస్పత్రుల సిబ్బందికి, నర్సులకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# టీఎంసీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్‌పై ఊరట నిరాక
- ఈడీ చర్యలకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
- కలకత్తా హైకోర్టు తీర్పుకు మద్దతు
- రూ.440 కోట్ల నిధులపై కొనసాగుతున్న ఆంక్షలు
- మనీ లాండరింగ్ కేసులో వేగంగా విచారణ
- రోజువారీ ఖర్చులకు మాత్రమే పరిమిత అనుమతి
- నిధుల మళ్లింపుపై ఈడీ కీలక ఆరోపణలు
- విమానం, హెలికాప్టర్ కొనుగోళ్లపై అనుమానాలు
- ఆరు ఖాతాలు ఫ్రీజ్.. మూడింటికి టీఎంసీ సంబంధం



న్యూఢిలీ
భారత సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (టీఎంసీ)కి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ బ్యాంక్ అకౌంట్లను నిలిపివేస్తూ ఈడీ తీసుకున్న నిర్ణయంపై నిషేధం ఎత్తివేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విషయంలో కలకత్తా హైకోర్టు ఆదేశాలను సమర్థించింది. టీఎంసీ పార్టీపై మనీ లాండరింగ్ కేసు నమోదైంది. ఈ కేసును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ జరుపుతోంది. విచారణలో భాగంగా టీఎంసీ పార్టీకి చెందిన బ్యాంక్ అకౌంట్లను ఈడీ నిషేధించింది. పార్టీకి చెందిన మూడు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అకౌంట్లను ఈడీ జూలై 7న నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం టీఎంసీకి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో రూ.440 కోట్ల డబ్బు ఉంది. దీన్ని సవాల్ చేస్తూ ఈడీ.. కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. తమ బ్యాంక్ అకౌంట్లు తిరిగి నిర్వహించుకునేలా ఆదేశాలివ్వాలని కోరింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఈడీ నిర్ణయాన్ని సమర్థించింది. ఇదే సమయంలో పార్టీకి సంబంధించిన రోజువారీ ఖర్చులకు కొన్ని నిధులు వాడుకునేందుకు మాత్రం అనుమతించింది. ఇందుకోసం ప్రత్యేక అధికారిని కూడా నియమించింది. దీనిపై జూలై 20న ఆదేశాలిచ్చింది. కలకత్తా హైకోర్టు కూడా ఈడీ నిర్ణయాన్ని సమర్థించడంతో ఆ పార్టీ సుప్రీంకోర్టులో ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలే ఆధ్వర్యంలోని సుప్రీం బెంచ్ విచారణ జరిపింది. కలకత్తా హైకోర్టు ఆదేశాల్ని సమర్థిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. టీఎంసీ బ్యాంక్ అకౌంట్లపై ఈడీ విధించిన నిషేధాన్ని ఎత్తివేసేందుకు నిరాకరించింది. ఈ విషయంలో కోల్‌కతా హైకోర్టు సమతూకంగా, బాధ్యతగా వ్యవహరించిందని అభిప్రాయపడింది. హైకోర్టు వ్యవహరించిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా సంస్థ సహా పలు సంస్థలకు ఏప్రిల్ 2023 నుంచి జూన్ 2026 మధ్య నిధుల మళ్లింపు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఒక విమానం, ఒక హెలికాప్టర్ కొనుగోలుకు సంబంధించిన వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. దీనిలో భాగంగా గత నెలలో ఆరు బ్యాంక్ అకౌంట్లను ఈడీ ఫ్రీజ్ చేసింది. వాటిలో మూడు టీఎంసీకి సంబంధించినవి ఉన్నాయి.

# పాలిమర్ కరెన్సీ నోట్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

-రూ.10, రూ.20 నోట్లపై ప్రయోగాత్మక అమలు
-ఒక్కో డినామినేషన్‌లో 100 కోట్ల నోట్లు జారీ
-ఆర్‌బీఐ సిఫార్సుతో ముందడుగు వేసిన కేంద్రం
-విజయవంతమైతే దేశవ్యాప్తంగా విస్తరణకు అవకాశం
-కాగితపు నోట్లకు ప్రత్యామ్నాయం కాదన్న ప్రభుత్వం
-ప్రాథమిక దశలోనే పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ
-అమలు తేదీ, వ్యయంపై ఇంకా స్పష్టత లేదు
-ఎక్కువ కాలం మన్నే నోట్లపై ప్రభుత్వ దృష్టి
-అంతర్జాతీయ అనుభవాల ఆధారంగా కొత్త ప్రయోగం





న్యూఢిలీ
దేశంలో త్వరలో పాలిమర్ కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఒక్కో డినామినేషన్ లో వంద కోట్ల చొప్పున నోట్లను ప్రయోగాత్మకంగా జారీచేసే ప్రతిపాదనను ఆమోదించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి (ఖీఱఅఞఅవ వీఱఅఱర్‌వతీ) నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటుకు వెల్లడించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డు సిఫార్సు మేరకు 'ఆర్‌బీఐ చట్టం-1934' లోని సెక్షన్ 25 ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. ఈ క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే భవిష్యత్తులో ఈ రెండు విలువల్లోనీ పాలిమర్ నోట్లను క్రమబద్ధంగా జారీచేసే అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం చెలామణిలో ఉన్న కాగితపు నోట్ల స్థానంలో వీటిని తీసుకురావడం లేదని, వాటితో పాటే ఈ కొత్త నోట్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టంచేసింది. అయితే పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆర్‌బీఐ పేర్కొన్నది. అందువల్ల వీటిని ఎప్పుడు ప్రవేశపెడతారు..? దీనికి ఎంత ఖర్చవుతుంది..? అనే విషయాలపై ఇప్పుడే కచ్చితమైన వివరాలు చెప్పలేమని తెలిపింది. అంతర్జాతీయంగా చూస్తే, కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.


# పంచాయతీ సొమ్ము.. వ్యక్తిగత ఖాతాకు!


**-శాలిగౌరారంలో రూ 2.83 లక్షల బదిలీపై కలకలం**
**-సర్పంచ్ గుజిలాల శేఖర్‌బాబుపై తీవ్ర ఆరోపణలు..**
**సమగ్ర విచారణకు డిమాండ్**







Grama Panchayat:
**Shaligowraram**
LGD Code :208082
Change
**Successfully Paid ePOs**
Select Year
2026-2027
Purpose :
**Maintenance Of Sanitation Works And Purchase Of Sanitation Mterial As Per Note File No 08, Dt 13-07-2026**
Amount : ₹ 60,000
Paid To :
GUJILAL RAMANA
Bank Account No. :
*******4729
IFSC Code :
*******0763
Voucher No./Date :
XVFC/2026-27/P/18
[ 18/Jul/2026 ]
Signed by Sachiv :
Thatipamula Paparamulu [10 days ago]
Signed by Sarpanch :
Gujilal Shekar Babu [10 days ago]
Acknowledgement Received on :
10 days ago
Payment Received on :
10 days ago
e-Payment Order Created (10 days ago)
Payment Proposed by (Sachiv) DSC (10 days ago)
Signed by (Sarpanch) DSC (10 days ago)
PFMS Process (10 days ago)
Bank Payment (8 days ago)



Grama Panchayat:
**Shaligowraram**
LGD Code :208082
Change
**Successfully Paid ePOs**
Select Year
2026-2027
Purpose :
**Due Payment Of Thai Bazar Cleaning As Per Note File No 08, Dt 13-07-2026**
Amount : ₹ 1,728
Paid To :
GUJILAL RAMANA
Bank Account No. :
*******4729
IFSC Code :
*******0763
Voucher No./Date :
XVFC/2026-27/P/16
[ 18/Jul/2026 ]
Signed by Sachiv :
Thatipamula Paparamulu [10 days ago]
Signed by Sarpanch :
Gujilal Shekar Babu [10 days ago]
Acknowledgement Received on :
10 days ago
Payment Received on :
10 days ago
e-Payment Order Created (10 days ago)
Payment Proposed by (Sachiv) DSC (10 days ago)
Signed by (Sarpanch) DSC (10 days ago)
PFMS Process (10 days ago)
Bank Payment (8 days ago)


Grama Panchayat:
**Shaligowraram**
LGD Code :208082
Change
**Successfully Paid ePOs**
Select Year
2026-2027
Purpose :
**Purchase Of Tractor Diesel From Dec-2025 To March 2026 For Four Months As Per Note File No 08, Dt 13-07-2026**
Amount : ₹ 68,000
Paid To :
GUJILAL RAMANA
Bank Account No. :
*******4729
IFSC Code :
*******0763
Voucher No./Date :
XVFC/2026-27/P/13
[ 18/Jul/2026 ]
Signed by Sachiv :
Thatipamula Paparamulu [10 days ago]
Signed by Sarpanch :
Gujilal Shekar Babu [10 days ago]
Acknowledgement Received on :
10 days ago
Payment Received on :
e-Payment Order Created (10 days ago)
Payment Proposed by (Sachiv) DSC (10 days ago)
Signed by (Sarpanch) DSC (10 days ago)
PFMS Process (10 days ago)
Bank Payment


Grama Panchayat:
**Shaligowraram**
LGD Code :208082
Change
**Successfully Paid ePOs**
Select Year
2026-2027
Purpose :
**Thai Bazar Cleaning As Per Note File No 08, Dt 13-07-2026**
Amount : ₹ 12,772
Paid To :
GUJILAL RAMANA
Bank Account No. :
*******4729
IFSC Code :
*******0763
Voucher No./Date :
XVFC/2026-27/P/15
[ 18/Jul/2026 ]
Signed by Sachiv :
Thatipamula Paparamulu [10 days ago]
Signed by Sarpanch :
Gujilal Shekar Babu [10 days ago]
Acknowledgement Received on :
10 days ago
Payment Received on :
10 days ago
e-Payment Order Created (10 days ago)
Payment Proposed by (Sachiv) DSC (10 days ago)
Signed by (Sarpanch) DSC (10 days ago)
PFMS Process (10 days ago)
Bank Payment (8 days ago)


Grama Panchayat:
**Shaligowraram**
LGD Code :208082
Change
**Successfully Paid ePOs**
Select Year
2026-2027
Purpose :
**Purchase Of Sanitation Meterial (Bleaching Powder)**
Amount : ₹ 24,000
Paid To :
GUJILAL RAMANA
Bank Account No. :
*******4729
IFSC Code :
*******0763
Voucher No./Date :
XVFC/2026-27/P/14
[ 18/Jul/2026 ]
Signed by Sachiv :
Thatipamula Paparamulu [10 days ago]
Signed by Sarpanch :
Gujilal Shekar Babu [10 days ago]
Acknowledgement Received on :
10 days ago
Payment Received on :
10 days ago
e-Payment Order Created (10 days ago)
Payment Proposed by (Sachiv) DSC (10 days ago)
Signed by (Sarpanch) DSC (10 days ago)
PFMS Process (10 days ago)
Bank Payment (8 days ago)


Grama Panchayat:
**Shaligowraram**
LGD Code :208082
Change
**Successfully Paid ePOs**
Select Year
2026-2027
Purpose :
**Repairs To Gp Tanker As Per Note File No 08, Dt 13-07-2026**
Amount : ₹ 70,000
Paid To :
GUJILAL RAMANA
Bank Account No. :
*******4729
IFSC Code :
*******0763
Voucher No./Date :
XVFC/2026-27/P/17
[ 18/Jul/2026 ]
Signed by Sachiv :
Thatipamula Paparamulu [10 days ago]
Signed by Sarpanch :
Gujilal Shekar Babu [10 days ago]
Acknowledgement Received on :
10 days ago
Payment Received on :
10 days ago
e-Payment Order Created (10 days ago)
Payment Proposed by (Sachiv) DSC (10 days ago)
Signed by (Sarpanch) DSC (10 days ago)
PFMS Process (10 days ago)
Bank Payment (8 days ago)


Grama Panchayat:
**Shaligowraram**
LGD Code :208082
Change
**Successfully Paid ePOs**
Select Year
2026-2027
Purpose :
**Purchase Of Fogging Mechine**
Amount : ₹ 9,000
Paid To :
GUJILAL RAMANA
Bank Account No. :
*******4729
IFSC Code :
*******0763
Voucher No./Date :
XVFC/2026-27/P/12
[ 18/Jul/2026 ]
Signed by Sachiv :
Thatipamula Paparamulu [10 days ago]
Signed by Sarpanch :
Gujilal Shekar Babu [10 days ago]
Acknowledgement Received on :
10 days ago
Payment Received on :
10 days ago
e-Payment Order Created (10 days ago)
Payment Proposed by (Sachiv) DSC (10 days ago)
Signed by (Sarpanch) DSC (10 days ago)
PFMS Process (10 days ago)
Bank Payment (8 days ago)



**శాలిగౌరారం - ఆగస్టు 11 (మహాప్రభ)**
ప్రజల అవసరాల కోసం వినియోగించాల్సిన గ్రామపంచాయతీ నిధులు వ్యక్తిగత ఖాతాకు బదిలీ అయ్యాయన్న ఆరోపణలు శాలిగౌరారం మండలంలో తీవ్ర చర్చకు దారితీశాయి. గ్రామపంచాయతీ నిధుల నుంచి గుజిలాల రమణ అనే వ్యక్తి బ్యాంకు ఖాతాకు ఏకంగా రూ 2,83,500 బదిలీ అయినట్లు వౌచర్లు, చెల్లింపు వివరాలు చూపిస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ సర్పంచ్ గుజిలాల శేఖర్‌బాబు ఆధ్వర్యంలో జరిగినట్లు పేర్కొంటున్న ఈ చెల్లింపులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్యాకింగ్ మెషిన్ కొనుగోలు, ట్రాక్టర్ డీజిల్, శానిటేషన్ మెటీరియల్, బజార్ క్లీనింగ్, ట్యాంకర్ మరమ్మతులు, ట్రాక్టర్ సర్వీసింగ్ తదితర ఖర్చుల పేరుతో మొత్తాలు చెల్లించినట్లు వౌచర్లలో పేర్కొన్నట్లు సమాచారం.






**ఒక్క ఖాతాకే.. రూ 2.83 లక్షలు!**
ప్యాకింగ్ మెషిన్ -- రూ 9,000
ట్రాక్టర్ డీజిల్ -- రూ 68,000
శానిటేషన్ మెటీరియల్ -- రూ 24,000
తాయి బజార్ క్లీనింగ్ -- రూ 12,772
క్లీనింగ్ బకాయిలు -- రూ 1,728
పంచాయతీ ట్యాంకర్ మరమ్మతులు -- రూ 70,000
శానిటేషన్ పనులు, మెటీరియల్ -- రూ 60,000
ట్రాక్టర్ సర్వీసింగ్, మరమ్మతులు -- రూ 38,000
**మొత్తం రూ 2,83,500**

**బిల్లులు ఎక్కడ? చెల్లింపులు ఎందుకు వ్యక్తిగత ఖాతాకు?**
పంచాయతీ పనులకు సంబంధించిన చెల్లింపులు సంబంధిత విక్రేతలు, డ్రైవర్లు, మెకానిక్‌లు లేదా సేవలు అందించిన వ్యక్తులకు కాకుండా ఒక వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు ఎందుకు వెళ్లాయనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. అసలు బిల్లులు ఉన్నాయా? వౌచర్లలో పేర్కొన్న పనులు వాస్తవంగా జరిగాయా? కొనుగోలు చేసిన మెటీరియల్ ఎక్కడ ఉంది? పనులకు సంబంధించిన కొటేషన్లు, సరఫరా రశీదులు ఉన్నాయా? రూ 2,83,500 మొత్తాన్ని ఒకే వ్యక్తి ఖాతాకు బదిలీ చేయడానికి కారణమేంటి? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**అధికారుల విచారణ తప్పనిసరి**
పంచాయతీ నిధుల వినియోగంపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించి, బ్యాంకు స్టేట్‌మెంట్లు, వౌచర్లు, బిల్లులు, డిజిటల్ చెల్లింపుల వివరాలు, సంబంధిత పనుల భౌతిక స్థితిని పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిధుల వినియోగంలో అక్రమాలు బయటపడితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రజాధనానికి నష్టం జరిగితే ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి నిజానిజాలను నిగ్గు తేల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# ఇందిరమ్మ ఇళ్లు కావాలి

**- మంత్రిని కోరిన ఎమ్మెల్యే మదన్ మోహన్**
**-పేదల ఇంటి కల నెరవేర్చేందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవ**
**-ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయండి: మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి**

**ఎల్లారెడ్డి -11ఆగస్టు (మహాప్రభ )**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని అనేక అర్హులైన కుటుంబాలు ఇంకా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాయని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. మొదటి విడతలో అవకాశం రాని నిజమైన లబ్ధిదారులందరికీ అవకాశం కల్పించేలా అదనపు ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, నిర్మాణ దశలకు సంబంధించిన విడతల చెల్లింపులను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. నిధులు సకాలంలో అందితే లబ్ధిదారులు ఎలాంటి జాప్యం లేకుండా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుంటారని తెలిపారు. పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మరణించిన కృష్ణ కుటుంబానికి అండగా ఉంటా...

**-రూ.2లక్షల ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



**మెదక్ జిల్లా -11ఆగస్టు (మహాప్రభ )**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాపన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ కారోభార్ ఆకుల కృష్ణ కుటుంబానికి తాను అపద సమయంలో అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. మంగళవారం కృష్ణ స్వగ్రామానికి వెల్లిన ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని,చిన్న వయసులోనే కుటుంబానికి దూరం కావడం బాధాకరమన్నారు.కృష్ణ కుటుంబం ఒంటరిది కాదని,కష్టకాలంలో వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఈ సందర్భంగా రూ. 2లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అవుట్ సోర్సింగ్ కింద ఉద్యోగం కల్పిస్తానని, ఎలాంటి అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే,సహాయం చేసేందుకు ముందుంటానని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, భాస్కర్ లకు ధైర్యం కోల్పోకుండా మనోధైర్యంతో ఉండాలని సూచించారు.కృష్ణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుర్తివాడ మాజీ సర్పంచ్ రామాగౌడ్ ప్రమాదవ శాత్తూ ద్విచక్ర వాహనంపై నుండి కిందపడి వెన్నుముకపై బలమైన గాయాలు కావడంతో నడవలేని పరిస్థితి నెలకొందని తెలుసుకున్న అయన రామగౌడ్ సహోదరి ఇంటివద్ద ఉంటున్నారని తెలుసుకుని పరామర్శించారు.ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు.అయన వెంట పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పి.ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వెంకటేశం,సర్పంచులు శ్రీధర్,శ్రీనివాస్,శేఖర్, శ్రీశైలం అప్ప,యాదగిరి, నాయకులు శ్రీకాంత్ అప్ప, నిట్టలాక్షప్ప,బాపురెడ్డి, దోసని సంగమేశ్వర, ముశెట్టి కిష్టయ్య,కుర్తివాడ ప్రసాద్ గౌడ్, సత్యనారాయణ,ఎండీ. ఖలీం, ఎండీ.అబెద్, సంతోష్ రెడ్డి,కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా.. భవిష్యత్తుకు బాటగా.

**-యువతకు ఎస్పీ పిలుపు**
**-ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ ప్రెస్‌క్లబ్**
**-మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్.**




**మెదక్ జిల్లా -11ఆగస్ట్ (మహాప్రభ ).**
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన మెదక్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహాచారి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్తో పాటు మెదక్ పట్టణానికి చెందిన మీడియా ప్రతినిధులు మంగళవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఓటీపీ, పిన్, సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ తెలిపారు. వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు, విద్యార్థినుల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నివారణలో ప్రజలతో పాటు మీడియా సహకారం కీలకమన్నారు.ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహాచారి మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. మహిళలు, బాలికల భద్రత కోసం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు, సైబర్ నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలనకు చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా తరపున పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహాచారి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, కోశాధికారి చెవిటి అశోక్, గౌరవ కార్యవర్గ సభ్యులు కామాటి కృష్ణ, నీలం, శ్రీధర్, సందీప్, రమేష్, మన్నే శ్రీనివాస్,సిద్ధు, రాజాగౌడ్, రహమత్, ఫణిరాజ్, శ్రీహరిగౌడ్, కార్తీక్, సుబ్బు, మల్లేశం, ఫని, మల్లికార్జున్, లక్ష్మణ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# టేక్మాల్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ.

**-పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి.**
**-రౌడీషీటర్లు, సస్పెక్ట్స్ షీట్స్ పై నిరంతర నిఘా.**
**-మెదక్ జిల్లాలో ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్.**




**మెదక్ జిల్లా -11ఆగస్ట్ (మహాప్రభ ).**
టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు రాత్రి గస్తీ, వాహన తనిఖీలు, నాకాబందీలను పటిష్ఠంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రౌడీషీటర్లు, సస్పెక్ట్స్ షీట్స్, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. వారి కదలికలు, ప్రస్తుత కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల పునరావృతాన్ని అరికట్టేందుకు బీట్ పోలీసింగ్‌ను మరింత పటిష్ఠం చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా గ్రామాలు, విద్యాసంస్థల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని, సైబర్ క్రైం లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ప్రతి ఫిర్యాదును సక్రమంగా నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు.అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తూ పోలీస్‌శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఎస్పీ వెంట సీఐలు రేణుకరెడ్డి, సందీప్‌రెడ్డి, ఎస్‌ఐ అరవింద్ ఉన్నారు.

# ఆయిల్‌పామ్ తోటల్లో వీవిల్ విడుదల.



**మెదక్ జిల్లా -11ఆగస్ట్ (మహాప్రభ ).**
మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలంలోని ప్రభు వరగౌడ్ ఆయిల్‌పామ్ తోటల్లో పరాగ సంపర్కం కోసం ఉద్యాన శాఖ అధికారులచే ఎలిడోబియస్ కెమెరోనికస్ వీవిల్ ను విడుదల చేశారు. దీని వలన ఫలదీకరణ జరిగి గెలల ఏర్పాటు మెరుగుపడి దిగుబడి పెరుగుతుందని ఉద్యానవనాధికారి ప్రతాప్ సింగ్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ రైతులు ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి వీవిల్ వదలడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు ఎప్పటికప్పుడు ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జె. ప్రతాప్ సింగ్, హవేలీ ఘనపూర్ వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి, ఉద్యాన అధికారి రచన, లీవ్ పామ్ కంపెనీ మేనేజర్ కృష్ణ, కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారిణి తేజస్విని మరియు రైతులు పాల్గొన్నారు.

# రమావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరం

**-దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ ఆగస్టు 11( మహాప్రభ )**
దేవరకొండ మండలం పెద్ద తండాకు చెందిన రమావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం పెద్ద తండాలో బిచ్య నాయక్ మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.....బిచ్య నాయక్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామావత్ నర్సింహ, శేరిపల్లి సర్పంచ్ రమావత్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం.





**దేవరకద్ర ఆగస్టు 11 మహా ప్రభ**
భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని తన నివాసంపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి 150 ఏళ్లుగా వందేమాతరం నినాదం దేశ ప్రజల హృదయాల్లో జాతీయ స్ఫూర్తిని రగిలిస్తోంది ఈ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి వీధి ప్రతి ఇంటిలో ప్రతిధ్వనించేలా దేవరకద్ర నియోజకవర్గ మొత్తం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని బిజెపి దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి అన్నారు

## ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ విజయవంతంగా ముగియడంలో బి.ఎల్.ఎల కృషి అభినందనీయం

**-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ-11ఆగస్ట్ (మహాప్రభ**
ఎస్.ఐ.ఆర్.(సర్) ప్రక్రియ విజయవంతంగా ముగియడంలో బూత్ లెవల్ ఏజెంట్లు ( బిఎల్ఎల ) అందించిన సేవలు, చూపిన నిబద్ధత అభినందనీయమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ, అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడటంతో పాటు అనర్హులైన ఓటర్లను గుర్తించే ప్రక్రియలో బి ఎల్ ఏ ల చూపిన నిబద్ధత, పట్టుదల, బాధ్యత ప్రశంసనీయమన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులు, అనర్హుల వివరాలను గుర్తించడం వంటి ప్రక్రియలో బి ఎల్ ఏ లు కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజల వద్దకు వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ప్రతి బి ఎల్ ఏ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.

# మహా భజన కార్యక్రమానికి కంఠరెడ్డి. తిరుపతిరెడ్డికి ఆహ్వానం.



**మెదక్ జిల్లా -11ఆగస్ట్ (మహాప్రభ ).**
మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఆగస్టు 15న రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా భజన కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి. తిరుపతిరెడ్డికి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా రామభక్త భజన పరివార్ సభ్యులు తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆగస్టు 15న నిర్వహించనున్న ఈ మహా భజన కార్యక్రమానికి భక్తులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డిని కార్యక్రమానికి తప్పక హాజరై భజన కార్యక్రమంలో పాల్గొనాలని రామభక్త భజన పరివార్ సభ్యులు ఆహ్వానించారు.

## కోల్ముంతలపహాడ్ గ్రామపంచాయతీలో నిధుల వినియోగం, అభివృద్ధి పనులపై విచారణ చేయాలి

**-ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించిన వార్డు మెంబర్లు .**



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 11 (మహాప్రభ)**
కొండమల్లేపల్లి మండలం ఆగస్టు 11 కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కోల్ముంతలపహాడ్ గ్రామపంచాయతీలో విడుదల అయిన నిధులు పట్ల విచారణ జరిపించాలని వార్డు నెంబర్లు ఎంపీడీవో ని కలిసి వినతి పత్రం అందజేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళితే కోల్ ముంతల పహాడ్ గ్రామపంచాయతీలో వీధి దీపాలు, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గ్రామస్థులు మరియు వార్డ్ మెంబర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామపంచాయతీ నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు సంబంధించిన ఎం బి లు, బిల్లులు, వౌచర్లు తదితర రికార్డులపై పారదర్శకత కల్పించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోటతున్నారు అదేవిధంగా, సర్పంచ్ భర్త అధికారిక హోదా లేకుండా పంచాయతీ పరిపాలన, అభివృద్ధి పనులు మరియు నిర్ణయ ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరిపించాలని కోరుత ఎంపీడీవో ను కలసి వినతి పత్రం సమర్పించారు గ్రామపంచాయతీ నిధులు ప్రజల అభివృద్ధి కోసమే వినియోగించాలి పారదర్శకత, జవాబుదారీతనం పాటించి సమగ్ర విచారణ జరిపించాలని వార్డు నెంబర్లు బొడ్డుపల్లి మల్లయ్య నెల్లికంటి గోపి వస్కుల సాలయ్య రామావత్ సీతారం రామావత్ లక్ష్మి ఎంపీడీవోని కలిసి వినతిపత్రం అందజేశారు

## కంబాలపల్లి లో పింఛన్ దరఖాస్తు ఫారంలు ఉచితంగా పంపిణీ చేసిన చందంపేట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవింద్ యాదవ్.



**దేవరకొండ డివిజన్ ఆగస్ట్ 11 (మహాప్రభ)**
చందంపేట మండల పరిధిలో కంబాల పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టు వంటి. దివ్యాంగులకు మరియు వితంతువులకు మరియు ఒంటరి మహిళలకు అలాగే గీత కార్మికులకు పింఛన్ దరఖాస్తు ఫారంలను ఉచితంగా పంపిణీ చేసిన చందంపేట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవింద్ యాదవ్ మరియు ఈ కార్యక్రమంలో వారితోపాటు కంబాలపల్లి ఉపసర్పంచ్ చిమట ముత్తయ్య యాదవ్ పంచాయతీ కార్యదర్శి గోనుగుంట్ల గోవిందుమరియు లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చూడాలని పంచాయతీ సెక్రెటరీ కోరారు ఎక్కడ కూడా అవకతవకలు లేకుండా అర్హులైన వారిని గుర్తించాలని. తెలియజేశారు ,ఫారం నింపి సంబంధిత జిరాక్సును జతపరిచి వాటిని గ్రామపంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ అందజేయాలని కోరారు


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన లక్ష్మీ పల్లి సర్పంచ్



**దేవరకద్ర ఆగస్టు 11 మహాప్రభ**
దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి గ్రామంలో ఈరోజు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు లక్ష్మం పల్లి గ్రామ సర్పంచ్ పెద్ద ముని లక్ష్మీ ఆంజనేయులు ఉప సర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బోయ రాముడు పార్టీ నాయకులు విలేజ్ సెక్రటరీ రామచంద్రయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పెద్ద ముని నరేష్ పెద్దమని చంద్రకళకు సర్పంచ్ అందజేశారు

## మంచి నీళ్ల బోరుని రిపేరు చేయించిన 10 వార్డ్ కౌన్సిలర్

**దేవరకద్ర ఆగస్టు 11 మహాప్రభ**
దేవరకద్ర మున్సిపాలిటీ బల్స్ పల్లి గ్రామంలో మంచినీటి బోరును రిపేరు చేయించిన అరుణా చంద్రమౌళి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు రిపేరు చేయించిన పదో వార్డ్ కౌన్సిలర్ అరుణా చంద్రమౌళి



## రోడ్డు ప్రమాదంలో కారోబార్ కృష్ణ మృతి బాధాకరం.


**-చిన్నారిని ఎత్తుకుని కంటతడి పెట్టిన పద్మాదేవేందర్‌రెడ్డి.**
**-అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్.**



**మెదక్ జిల్లా -11ఆగస్ట్ (మహాప్రభ ).**
పాపన్నపేట గ్రామపంచాయతీ కారోబారుగా విధులు నిర్వహిస్తున్న ఆకుల కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో కృష్ణ మృతిచెందారు. విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం పాపన్నపేటకు చేరుకుని కృష్ణ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కృష్ణ భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కృష్ణకు తొమ్మిది నెలల చిన్నారి ఉండటాన్ని చూసి పద్మాదేవేందర్‌రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. చిన్నారిని ఎత్తుకుని కంటతడి పెట్టారు. కృష్ణ సోదరులు ఆకుల శ్రీనివాస్, ఆకుల భాస్కర్‌లను ఓదార్చి ధైర్యం చెప్పారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే ఉండి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తొమ్మిది నెలల చిన్నారిని చూసి తన మనసు కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణ కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి, మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాడేపు సోములు, నాయకులు కాశీనాథ్‌రావు, ఉప్పరి వెంకటేశం, రంగంపేట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి

**- బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.**



**గడ్డి అన్నారం – 11 ఆగస్టు (మహప్రభ)**
గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హర్ ఘర్ తిరంగా పిలుపులో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఈరోజు ఉదయం తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ, త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా మాత్రమే కాదని, దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు, భారతీయుల ఐక్యతకు ప్రతీక అని అన్నారు.దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి భారతీయ పౌరుడు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ జెండాతో ఫోటో దిగిన అనంతరం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేయడం ద్వారా దేశభక్తిని చాటుదామని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో మెదక్ జిల్లా 100 శాతం పూర్తి.

**-మెదక్ నియోజక వర్గంలో 2,20,427 మంది ఓటర్లలో 201705 మంది వివరాల డిజిటలైజేషన్.**
**-నర్సాపూర్ నియోజకవర్గంలో 2,32714 మంది ఓటర్లలో 20,84,99 డిజిటలైజేషన్ పూర్తి.**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ జిల్లా -11ఆగస్ట్ (మహాప్రభ ).**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మెదక్ జిల్లా ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జూన్ 25వ తేదీన ప్రారంభమైందని తెలిపారు. తొలి దశలో జూన్ 25 నుంచి జూన్ 30వ తేదీ వరకు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.అనంతరం జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించడంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, డిజిటలైజేషన్



ప్రక్రియను మెదక్ జిల్లాలో నూరు శాతం పూర్తి చేసినట్లు వెల్లడించారు.మెదక్ నియోజకవర్గంలో మొత్తం 2,20,427 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,01705 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 91.51 శాతంగా ఉందని పేర్కొన్నారు.మిగిలిన 18,722 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 5431 మంది మరణించిన వారు, 3433 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 8948 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు,874 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని,36 అదర్స్ గా ఉన్నారని వెల్లడించారు.

అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 8.49 శాతంగా ఉందన్నారు.నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం 232713 మంది ఓటర్లు ఉండగా, వారిలో 20,8499 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 89.59 శాతంగా ఉందని పేర్కొన్నారు.మిగిలిన 24,214 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 7735 మంది మరణించిన వారు, 3414 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 12153 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, 634 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని వెల్లడించారు. 278 అదర్స్ గా అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 10.41 శాతంగా ఉందన్నారు.డిజిటలైజేషన్ పూర్తయిన వారి శాతం, వివిధ కారణాలతో అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన శాతం కలిపి మెదక్ ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# ఆషాఢ అమావాస్య విశిష్టత భక్తి విశ్లేషణ

**దేవరకద్ర ఆగస్టు 11 మహాప్రభ**
దక్షిణాయంలో వచ్చే తొలి అమావాస్య అయిన ఆషాఢ అమావాస్య రోజున పితృదేవతలకు ఆహ్వానం పలుకుతూ తర్పణాలను విడిస్తే మంచిదని సూచిస్తారు. కాబట్టి ఈ రోజున పెద్దలని తల్చుకుంటూ పితృకర్మలు నిర్వహించినా, వారి పేరున దానధర్మాలు చేసినా పెద్దల ఆత్మశాంతిస్తుందన్నమాట! ఆషాఢ అమావాస్య రోజున గౌరీ పూజ చేయడం కూడా మంచిదట. ఆషాఢ అమావాస్య మర్నాటి నుంచి శ్రావణ మాసం మొదలవుతుంది. శ్రావణ మాసం అంటే పెళ్లి ముహూర్తాలు మొదలయ్యే కాలం. కాబట్టి ఈ శ్రావణంలో అయినా మంచి పెళ్లి సంబంధం కుదరాలని కోరుకుంటూ, మాసానికి ముందు రోజున కన్నెపిల్లలు గౌరీదేవిని పూజిస్తారు. ఇందుకోసం పసుపు ముద్దని గౌరీదేవిగా భావించి, ఆమెను కొలుచుకుంటారు. బియ్యపు పిండితో చేసిన కుడుములను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ రోజు గౌరీపూజ చేసుకుని ఆమె రక్షను ధరించిన అవివాహితులకు త్వరలోనే వివాహం జరుగుతుందని నమ్ముతారు. ఈ ఆషా ఢ అమావాస్య రోజున గౌరీపూజ నోముని నోచుకుంటారట. ఈ వ్రతానికి ప్రధానదైవం గౌరీదేవి. తమ మాంగళ్యం కళకాలం నిలచి ఉండాలని గౌరమ్మను వేడుతారు. ఆషాఢ బహుళ అమావాస్యనాడు కొన్ని ప్రాంతాలలో దీపపూజ చేయడం కూడా కనిపిస్తుంది. ఆషాఢమాసంతో సూర్యుడు దక్షిణాయనానికి మరలుతాడు. రాత్రివేళలు పెరుగుతాయి, చలి మొదలవుతుంది. చలి, చీకటి



అనేవి అజ్ఞానానికి, బద్ధకానికీ, అనారోగ్యానికీ చిహ్నలు. వాటిని పారద్రోలి వెలుగుని, వేడిని ఇచ్చేవి దీపాలు. అందుకు సూచనగా దీపపూజని చేస్తారు.

**ఆషాఢ అమావాస్య వైశిష్ట్యం :**
ఆషాఢ మాసపు అమావాస్య నక్షత్ర అమావాస్య, చుక్కల అమావాస్య. ఈ అమావాస్య నాడు దేవతలను ఒక్కసారి తలచినా, పూజించినా వేయి జన్మలు విడువకుండా అర్చించిన ఫలితం లభిస్తుంది. పితృశ్రాద్ధం, దానం, హోమం చేస్తే అక్షయ ఫలం లభిస్తుంది. పితృదేవతలు సోమపథం అనే లోకంలో నివసిస్తుంటారు. వీరంతా మరీచి అనబడే ప్రజాపతి కుమారులు. వీరికి అగ్నిష్వాత్తులు అని పేరు. వీరి మానస పుత్రి పేరు అచ్ఛోద. ఈమె నదీ రూపంలో కూడా ప్రవహించేది. ఒకప్పుడు ఈమె వెయ్యి ఏళ్ళు స్త్రీ రూపంలో, తానే నదీ రూపంలో ప్రవహిస్తున్న తన తీరంలో తపస్సు చేసింది. పితృదేవతలు ప్రత్యక్షమయ్యారు. ఏం కావాలో కోరుకోమన్నారు. వారంతా మారు రూపాలలో, దివ్యరూపాలలో ఉన్నారు. అందులో ఒకాయన “మావసుడు”. అచ్ఛోద ఆయనను తన తండ్రిగా గుర్తించలేక భర్తవు కమ్మని వరం కోరింది. తండ్రిని కామించిన దోషంతో ఆమె మానవ స్త్రీ అయిపోయింది. కాని మావసుడు మాత్రం ఆమెను ఏమాత్రం కామించలేదు. మావస్య కాలేదు కనుక ఆమెకు అమావాస్య అని పేరు వచ్చింది. అనగా మావసునికి ప్రియురాలు కానిది అని అర్థం. ఆమె తపస్సుకు మెచ్చిన పితృదేవతలు ఆమె పేరుతో అమావాస్యా తిథిని ఏర్పాటు చేసి ఆరోజు పితృ తర్పణాలు ఇచ్చే వారికి అనంత సుఖాలు ఇస్తామని వరాలిచ్చారు. అచ్ఛోద మానవ స్త్రీ అయిపోయి పితృదేవతలని కరుణించమని కోరగా, వారు ఇరువది ఎనిమిదవ ద్వాపరంలో చేప కడుపు నుండి పుట్టి మత్స్యగంధిగా, సత్యవతిగా పరాశరుడు వల్ల కృష్ణ ద్వైపాయన మునిని పుత్రునిగా పొంది, కన్యగానే ఉంటావనీ, శంతన పత్నివౌతావనీ, ఆపై వ్యాసుని వల్ల తరిస్తావని వరమిచ్చారు. ఆమెయే సత్యవతిగా జన్మించింది. పండితులు చెప్పారు

# బిజినెస్

## ఎలక్ట్రిక్ వెహికల్‌గా తిరిగి రానున్న టాటా నానో.. ఈసారి అదరగొట్టేస్తుందా



భారతీయ వాహన రంగంలో టాటా సంస్థ రూపొందించిన నానో కారు ఒక సంచలనం. అనుకున్నంత విజయం సాధించకపోయినా.. భారతీయులపై నానో కారు చూపిన ప్రభావాన్ని మర్చిపోలేం. సామాన్యుడికి కూడా తక్కువ ధరలోనే కారు (ఫోర్ వీలర్) అందించాలనే టాటా ప్రయత్నం మెచ్చుకోదగ్గదే. 2009లో మార్కెట్లోకి విడుదలైన ఈ కారు 2018లో నిలిచిపోయింది. ఎనిమిదేళ్ల క్రితం ఆగిపోయిన ఈ కారు ఇప్పుడు తిరిగి మార్కెట్లోకి రాబోతుందనే ప్రచారం జరుగుతోంది. అయితే, ఈసారి సరికొత్తగా. అదీ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ)గా. త్వరలో టాటా నానో ఈవీ రాబోతుందనే ప్రచారం చాలాకాలంగా జరుగుతోంది. ప్రస్తుతం ఈవీల హవా నడుస్తోంది. టూ వీలర్స్, ఫోర్ వీలర్స్, హెవీ వెహికల్స్ కూడా ఈవీ మోడల్‌లో వస్తున్నాయి. ఈవీ కార్లకు మంచి డిమాండ్ ఉంటోంది. అందులోనూ టాటా నానో తరహా ఈవీ, కాంపాక్ట్ కార్లు కొనేందుకు వినియోగదారులు ఆసక్తి చూపిస్తున్నారు. చిన్నకార్లను కోరుకుంటున్నారు. అందువల్ల నానో ఈవీకి ఇదే మంచి టైమ్ అని మార్కెట్ వర్గాల అంచనా. దీనికి తగ్గట్లే నానో ఈవీని కంపెనీ రూపొందిస్తున్నట్లు సమాచారం. నానో ఈవీ అందుబాటులోకి వస్తే అనేక రకాలుగా ఉపయోగం ఉంటుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కారు చిన్న సైజ్‌లో ఉంటుంది. దీంతో సిటీ రోడ్ల మీద సులభంగా తిరగడానికి వీలుంటుంది. అలాగే, తక్కువ స్పేస్‌లోనే ఈజీగా పార్క్ చేయొచ్చు. ఈవీ కాబట్టి, ఖర్చు తక్కువ. మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా తగ్గుతాయి. దీంతో టూ వీలర్స్ నుంచి చాలా మంది ఈజీగా నానో ఈవీకి మారిపోతారు. అందులోనూ మొదటిసారి కార్ కొనాలనుకునేవారికి ఇది మంచి ఛాయిస్ అవుతుంది. రెండో చిన్న కార్ కొనేవారికి కూడా ఇది ఉపయోగంగా ఉంటుంది. అయితే, గతంలోలాగా తక్కువ ధర అనే కాన్సెప్ట్ మాత్రమే కాకుండా.. ఈసారి సేఫ్టీ, స్టైల్, ఫీచర్స్, డిజైన్ వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తే బాగుంటుంది అనేది వాహనదారుల మాట. ప్రధానంగా మంచి సేఫ్టీ ఫీచర్స్ ఉండాలని వాహనదారులు కోరుతున్నారు. అలాగే, బెటర్ పెర్ఫామెన్స్, మంచి ఇంటీరియర్, లేటెస్ట్ స్మార్ట్ టెక్నాలజీ వంటివి యాడ్ చేస్తే నానోకు తిరుగుండదు. సైజ్, కాస్ట్ తక్కువగా ఉన్న పెర్ఫామెన్స్ విషయంలో మాత్రం వెనుకడుగు వేయొద్దని ప్రజల ఆలోచన. ఇందుకు అనుగుణంగా నానో ఈవీ వస్తే మంచి సక్సెస్ సాధించడం ఖాయం. ఇక, టాటా ఇప్పటికే ఈవీ కార్లలో దూసుకెళ్తోంది. టియాగో ఈవీ, పంచ్ ఈవీ, నెక్సాన్ ఈవీతోపాటు కొన్ని ఎస్‌యూవీలను కూడా లాంఛ్ చేసింది. ఇవన్నీ మంచి విజయం సాధించాయి. మరి టాటా నానో ఈవీ కూడా ఈ లిస్టులోకి వెళుతుందేమో చూడాలి. అయితే, నానో ఈవీపై టాటా సంస్థ ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 388 పాయింట్లు పతనం

భారత స్టాక్ మార్కెట్ మంగళవారం నష్టాల్లో ముగిసింది. సోమవారం లాభాల్లో ముగిసినప్పటికీ.. మంగళవారం నష్టాల బాటలోనే సాగింది. మధ్యాహ్నం 3.30 గంటలకు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 388 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 112 పాయింట్లు నష్టపోయింది. ఉదయం ట్రేడింగ్ నష్టాల్లోనే ప్రారంభమైంది. సోమవారం నాటి ముగింపుతో పోలిస్తే ఉదయం సెన్సెక్స్ 320 పాయింట్లు తక్కువగా 78,204 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 94 పాయింట్ల నష్టంతో 24,490 వద్ద ప్రారంభమైంది. చివరకు బీఎస్ఈ సెన్సెక్స్ 388.19 పాయింట్ల (0.49 శాతం) నష్టంతో 78,154.25 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 112.10 పాయింట్లు (0.46 శాతం) నష్టంతో 24,471.70 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్ మాత్రం మిశ్రమ ఫలితాల్ని సాధించింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 2.02 పాయింట్లు (0.01 శాతం) నష్టపోగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 34.63 పాయింట్లు (0.38 శాతం) లాభాలు పొందింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 1.17 శాతం నష్టపోయింది. నిఫ్టీ



రియాల్టీ 1 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఫార్మా మాత్రం 1.02 శాతం లాభపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో టైటాన్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, ఎటర్నల్ లాభపడ్డాయి. ఎటర్నల్ అత్యధికంగా 2.01 శాతం లాభపడింది. మరోవైపు భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్ సంస్థలు నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ 2.75 శాతం నష్టపోయింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో ట్రేడింగ్ నష్టాల్లో ముగిసింది. డాలర్‌తో రూపాయి మారక విలువ మరింత బలపడింది. మంగళవారం 15 పైసలు తగ్గిన రూపాయి 95.43 వద్ద కొనసాగుతోంది. ఉదయం 95.38 వద్ద ఓపెన్ కాగా, మధ్యలో 95.37కు చేరింది. చివరకు 95.43 వద్ద ముగిసింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.13 శాతం తగ్గి, 87.61 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## యాక్సిస్ ఎనర్జీతో ఓలా జట్టు

బెంగళూరు,

ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్.. తాజాగా యాక్సిస్ ఎనర్జీతో జట్టుకట్టింది. 2032 నాటికి 20 గిగావాట్ల బ్యాటరీ ఎనరీ స్టోరేజ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. యుటిలిటీ–స్కేల్, సీఅండ్ఐ ఎనర్జీ స్టోరేజ్ ప్లాట్‌ఫామ్‌లో తొలి ఒప్పందం ఇదేనని పేర్కొంది. 2028 తర్వాత ప్రతియేటా 5 గిగావాట్ల వరకు వార్షిక సామర్థ్యాన్ని పెంచుకోనున్నది.

## 18 నెలల్లో 17 కేజీలు తగ్గిన సర్ఫరాజ్ ఖాన్.. ఇది కదా కమ్‌బ్యాక్ అంటే..!

**టీమిండియా టెస్ట్ జట్టులోకి సర్ఫరాజ్ రీఎంట్రీ**
**18 నెలల్లో 17 కిలోల బరువు తగ్గిన సర్ఫరాజ్**
**ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో తొలి టెస్టు ప్రారంభం**



టీమిండియా యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ తిరిగి భారత జట్టులోకి వచ్చేశాడు. నిలకడగా పరుగులు చేస్తున్నా.. ఫిట్ నెస్ కారణాలతో జట్టుకు దూరమైన అతడు.. ఇప్పుడు అనూహ్యంగా జట్టులోకి వచ్చాడు. శ్రీలంకతో టెస్ట్ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులోని సాయి సుదర్శన్ గాయంతో దూరం కావడం అతడికి కలిసొచ్చింది. దానికి తోడు ఫిట్‌నెస్‌పై కూడా ఫోకస్ చేసి.. మంచి శరీరాకృతి సంపాదించాడు. దీంతో జట్టులోకి తనను ఎంపిక చేయాల్సిన పరిస్థితిని అతడు సృష్టించాడు. గతంలో భారీ బరువు వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న సర్ఫరాజ్ ఖాన్.. ఇప్పుడు సూపర్ స్లిమ్ అయ్యాడు. గత 18 నెలల్లోనే అతడు సుమారు 17 కేజీల బరువు తగ్గాడని సమాచారం. దీంతో చాలా హుషారుగా సర్ఫరాజ్ కనిపిస్తున్నాడు. ఇటీవల ముంబై టీ20 లీగ్‌లో అతడు మెరుపు బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో టెస్ట్ సిరీస్ ద్వారా.. అదిరిపోయే కమ్ బ్యాక్ ఇవ్వాలని భావిస్తున్నాడు. నిజానికి శ్రీలంకతో టెస్ట్ సిరీస్ కోసం సుదర్శన్ రీప్లేస్‌మెంట్‌గా ముగ్గురి మధ్య పోటీ ఏర్పడింది. రుతురాజ్ గైక్వాడ్, షేక్ రషీద్ పేర్లు కూడా వినిపించినా.. స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటాడనే పేరున్న సర్ఫరాజ్ వైపే.. సెలక్టర్లు మొగ్గుచూపించారు. అయితే అతడికి తుది జట్టులో చోటు దక్కుతుందా లేదా అన్నది తేలాల్సి ఉంది. మహమ్మద్ కైఫ్ లాంటి మాజీ ప్లేయర్.. ధ్రువ్ జురెల్ ప్లేసులో ప్లేయింగ్ లెవెన్‌లోకి తీసుకోవాలని సూచించాడు. మరి టీమ్ మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తోంది.. అతడికి చోటు దక్కుతుందా.. లేదా అన్నది తేలాల్సి ఉంది.

**శ్రీలంకతో సిరీస్ కోసం భారత జట్టు..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రర్, దేవదత్ పడిక్కల్, సారాంశ్ జైన్, ఆకిబ్ నబీ, సర్ఫరాజ్ ఖాన్

## పెళ్లి పేరుతో మోసం.. రేప్ కేసులో ఐపీఎల్ ప్లేయర్ అభిషేక్ పోరెల్ అరెస్ట్!

**పెళ్లి పేరుతో మోసం చేశాడని వైద్య విద్యార్థిని ఆరోపణ**
**కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో అభిషేక్‌పై చర్యలు**



భారత దేశవాళీ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మెరుపులు మెరిపించిన యువ వికెట్ కీపర్ బ్యాటర్ అభిషేక్ పోరెల్ తీవ్రమైన లైంగిక దాడి ఆరోపణల్లో చిక్కుకున్నాడు. పెళ్లి పేరుతో తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఓ వైద్య విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీలో పోలీసులు పోరెల్‌ను అరెస్ట్ చేశారు. హుగ్లీలోని ఎమామి సిటీలో అతడిని అదుపులోకి తీసుకుని, వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చించురా న్యాయస్థానంలో హాజరుపరిచారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. 2023 జనవరి నుంచి అభిషేక్ పోరెల్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. పెళ్లి చేసుకుంటానని చెప్పి, పోరెల్ తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని సదరు విద్యార్థిని ఆరోపించింది. తాము కలిసి విదేశాలకు సైతం వెళ్లామని తెలిపింది. ఏడాది కాలంగా వీరి మధ్య విబేధాలు తలెత్తాయి. ప్రశ్నించిన తనపై దాడి చేసి, బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితురాలు తన ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ కేసులో పోలీసులు సరైన చర్యలు తీసుకోవడం లేదని బాధితురాలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ధర్మాసనం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, నిందితుడైన అభిషేక్ పోరెల్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, అతడి వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేయాలని జూలై 14న బెంగాల్ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో పోలీసులు చర్యలు ముమ్మరం చేసి, కీలక ఆధారాలతో కూడిన పెన్ డ్రైవ్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి పోరెల్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. బెంగాల్ తరఫున దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలతో ఇండియా–ఏ జట్టుకు సైతం ఎంపికైన 23 ఏళ్ల పోరెల్ కెరీర్‌కు ఈ అరెస్ట్ పెద్ద ఎదురుదెబ్బగా మారింది. గతంలో ఈ ఆరోపణలను పోరెల్ ఖండించాడు. అయితే ప్రస్తుతం అతడు పోలీసు కస్టడీలో ఉన్నందున కోర్టు విచారణ ఆధారంగానే ఈ కేసులో తుది తీర్పు వెలువడనుంది. వికెట్ కీపర్ కమ్ లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన అభిషేక్ పోరెల్.. ఐపీఎల్‌లో 2023 నుంచి ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. ఇప్పటి వరకు 35 ఐపీఎల్ మ్యాచ్‌లలో 25.63 సగటుతో 769 పరుగులు చేశాడు. అత్యధిక స్కోర్ 65గా ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడిన అభిషేక్ పోరెల్ 27 సగటుతో 108 పరుగులే చేశాడు

# స్పోర్ట్స్

## సిరాజ్ కాదు.. భారత జట్టు అస్త్రం ఆ కుర్రాడే..!



వామప్ మ్యాచ్‌లో గెలుపొందిన భారత జట్టు టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతోంది. శ్రీలంక ఎలెవన్ బ్యాటర్ల ముందు తేలిపోయిన మన బౌలర్లు ఏ మేరకు రాణిస్తున్నారు? అనేది ప్రశ్నార్థకంగా మారింది. మరో నాలుగు రోజుల్లో గాలేలో మ్యాచ్ ఉండడంతో... లంక బ్యాటర్లను నిలువరించే పేసర్ ఎవరు? అనేది ఆసక్తి రేపుతోంది. ఈ నేపథ్యంలో శ్రీలంక దిగ్గజం పర్వేజ్ మొహరూఫ్ తమ ఆటగాళ్లకు టీమిండియాలోని పొడగరి పేసర్ నుంచి ముప్పు ఉందని తెలిపాడు. టెస్టు సిరీస్‌లో ఆ కొత్త బౌలరే శుభ్‌మన్ గిల్ సేనకు ప్రధాన అస్త్రం అవుతాడని మహరూఫ్ పేర్కొన్నాడు. టెస్టు సిరీస్‌లో ఓవైపు గాయాలు.. మరోవైపు శ్రీలంక ఎలెవన్‌పై భారీగా పరుగులిచ్చుకున్న బౌలర్లు.. భారత జట్టుకు సవాల్‌గా మారనున్నాయి. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ నేతృత్వంలోని టీమిండియా బౌలింగ్ దళం ఏమేర రాణిస్తుంది? అనేది చూడాలి. అయితే.. అరంగేట్రం నుంచి ఆకట్టుకుంటున్న గుర్నూర్ బ్రార్ టీమిండియా తరపుముక్క అవుతాడని శ్రీలంక వెటరన్ పర్వేజ్ మహరూఫ్ అన్నాడు. ‘పాత బంతితో బుమ్రా రివర్స్ స్వింగ్ రాబట్టగలడు. ఇప్పుడు అతడు దూరమవ్వడం భారత్‌కు ఎదురుదెబ్బే. దాంతో, టీమిండియా వికెట్ తీసే అవకాశాలపై ప్రభావం పడుతుంది. కానీ, సిరాజ్ మంచి బౌలరే. అయితే.. ఈ సిరీస్‌లో ఇండియాకు గుర్నూర్ బ్రార్ కీలకం కానున్నాడు అని నా అభిప్రాయం. అతడు బౌన్స్ రాబట్టగలడు. అతడిలో మంచి పేస్‌తో పాటు కసి కూడా ఉంది. కానీ, అతడు ఇంకా టెస్టులు ఆడలేదు. అయినా సరే .. లంక బ్యాటర్లను గుర్నూర్ ఇబ్బంది పెట్టగలడు. ఇక స్పిన్నర్ల విషయానికొస్తే.. జడేజా, కుల్దీప్.. సుతార్, సరాన్ష్‌లో ఒకరిని ఆడించే అవకాశముంది’ అని మహరూఫ్ వెల్లడించాడు. ఆగస్టు 15న గాలే స్టేడియంలో ఆతిథ్య లంకను భారత జట్టు ఢీ కొట్టనుంది.

# అల్లరి నరేష్ 'రంభ ఊర్వశి మేనక' టీజర్ విడుదల..

నవ్వులు పంచేందుకు వస్తోన్న టాలీవుడ్ కామెడీ కింగ్!




టాలీవుడ్ కామెడీ కింగ్ అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' . చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన నలుగురు కథానాయికలు రాశిసింగ్, విష్ణు ప్రియా, సురభి, ప్రిషా సింగ్ నటిస్తున్నారు. తన వంశ పారపర్యంగా వచ్చిన కోరికల బుక్‌తో భూమి మీదకి రంభ, ఊర్వశి, మేనకలను పిలిచిన అనంతరం జరిగిన పరిణామలు ఏంటి అనేది ఈ సినిమా స్టోరీ.ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ (ూఅఖుజూబతీఖు ౕబఎఱశీం) బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా పూర్తిగా వినోదాత్మక నేపథ్యంలో రూపొందుతోంది. విడుదలైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తూ, అల్లరి నరేష్ మార్క్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని స్పష్టం చేస్తోంది. ఈ చిత్రం సెప్టెంబర్ 04న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# కలెక్షన్లలో కనకరాజు దూకుడు



మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.

# మెగా ఆఫర్ కొట్టేసిందట?



గత ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం'.. ఈ ఏడాది సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు'.. ఇలా వరుస సంక్రాంతి విజయాలతో పండుగ హీరోయిన్‌గా పేరు గాంచింది హర్యానా అందం మీనాక్షి చౌదరి. ప్రస్తుతం నాగచైతన్యతో 'వృషకర్మ' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నది ఈ అందాలభామ. ఇదిలావుంటే.. ఓ అపూర్వమైన అవకాశం మీనాక్షి చౌదరి తలుపు తట్టినట్టు ఫిల్మ్ వర్గాల్లో ఓ వార్త బలంగా వినిపిస్తున్నది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా కేఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మెగా 158'(వర్కింగ్ టైటిల్) చిత్రంలో మీనాక్షి చౌదరి నటించనున్నదట.అయితే.. ఆమెది హీరోయిన్ పాత్ర కాదని, ఓ అతిథి పాత్రలో ఆమె కనిపిస్తుందని తెలుస్తున్నది. ఈ సినిమా ఫ్లాష్‌బ్యాక్‌లో ఆమె పాత్ర ఉంటుందట. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఫ్లాష్‌బ్యాక్‌లో వచ్చే మెగాస్టార్ పాత్రలో చాలా వేరియేషన్స్ ఉంటాయని, మాఫియా నేపథ్యంలో ఆయన పాత్ర సాగుతుందని వినికిడి. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా సాగే ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ, లోహత్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# భారీ రన్‌టైమ్‌తో రాబోతున్న యశ్ 'టాక్సీక్'..



సౌత్ ఇండియన్ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సీక్' . గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేజీఎఫ్ సిరీస్ తర్వాత యశ్ నుండి వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది.తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రానికి 3 గంటల 11 నిమిషాల భారీ రన్‌టైమ్ ఉండబోతున్నట్లు సమాచారం. సినిమా కథాంశం, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు ఎమోషనల్ డ్రామాకు తగినట్లుగా నిడివి కాస్త ఎక్కువగా ఉండొచ్చని, దాదాపు మూడు గంటల పాటు సినిమాను నడిపించేలా దర్శకురాలు ప్లాన్ చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాను ఐమాక్స్ ఫార్మట్‌లలో కూడా విడుదల చేయబోతున్నారు. అయితే ఇందులో విశేషం ఏమిటంటే కన్నడ నుంచి రెండు సినిమాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) ఐమాక్స్ ఫార్మట్‌లో విడుదల చేసిన ఏకైక హీరోగా యష్ రికార్డులకెక్కాడు.

# నాగార్జున 'నాగ్100' నుంచి బిగ్ అప్డేట్..

-ఆగస్టు 29న ఎలాంటి సర్‌ప్రైజెస్ రానున్నాయి..!



అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున 100వ చిత్రం 'నాగ్100'పై ఎట్టకేలకు ఓ కీలక అప్డేట్ బయటకు వచ్చింది. కొంతకాలంగా ఈ ప్రాజెక్ట్ గురించి రకరకాల వార్తలు, ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాలను ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. నాగార్జున పుట్టినరోజు ఆగస్టు 29. ఈ ప్రత్యేక రోజునే 'నాగ్100' ప్రమోషన్లకు శ్రీకారం చుట్టనున్నట్లు తాజా సమాచారం. ఇందులో భాగంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు ప్రత్యేక బర్త్‌డే గ్లింప్స్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయనున్నారని తెలుస్తోంది.ఇప్పటివరకు 'నాగ్100'కు సంబంధించి అధికారికంగా పెద్దగా వివరాలు బయటకు రాకపోవడంతో.. ఆగస్టు 29న విడుదల కానున్న అప్డేట్‌పై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. నాగార్జున 100వ సినిమా కావడంతో ఈ ఫస్ట్ లుక్ ఎలా ఉండబోతుందనే చర్చ కూడా మొదలైంది. నాగార్జున తన కెరీర్‌లో ఎన్నో విభిన్నమైన పాత్రలు, ప్రయోగాత్మక చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు ఆయన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైన మైలురాయిగా నిలవబోతున్న 100వ చిత్రం కావడంతో 'నాగ్100'పై సహజంగానే అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా కథ, కాన్సెప్ట్, నాగార్జున పాత్రతో పాటు భారీ తారాగణం ఉంటుందా? అనే విషయాలపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అయితే ఇప్పటివరకు మేకర్స్ మాత్రం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడించలేదు. 'నాగ్100' చిత్రానికి రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. 100వ సినిమా వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను ఆయన ఎలా తెరకెక్కించబోతున్నారనే ఆసక్తి కూడా ఉంది. నాగార్జున ఇమేజ్‌కు తగ్గట్టుగా కథను ప్రత్యేకంగా డిజైన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ గోప్యంగా ఉంచుతున్నారు. ముఖ్యంగా సినిమా జానర్, నాగార్జున లుక్, ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్ వంటి అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్న ఫస్ట్ లుక్ పోస్టర్, బర్త్‌డే గ్లింప్స్‌తో 'నాగ్100' ప్రపంచాన్ని తొలిసారి ప్రేక్షకులకు పరిచయం చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. ఈ అప్డేట్‌తో సినిమాపై ఉన్న ఊహాగానాలకు కొంతమేర తెరపడే అవకాశం ఉంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com